# దారులన్నీ 'యువ గర్జన'కే

- జమ్మికుంటలో ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిన యువకులు
- 'జై కేసీఆర్.. జై కౌశిక్ అన్నా' నినాదాలతో మార్మోగిన గ్రామాలు



వీణవంక: ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, యువకులు

వీణవంక, అక్టోబర్ 27: యువ గర్జన పేరిట జమ్మికుంట పట్టణంలో బుధవారం నిర్వహించిన యువత ఆత్మీయ సమ్మేళనానికి మండలం నుంచి యువకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ముందుగా మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 500 ద్విచక్ర వాహనాలపై వెయ్యి మంది మండల కేంద్రంలో హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి నివాసానికి చేరుకోగా, ఆయన జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత గులాబీ జెండాలు పట్టుకొని 'జై కేసీఆర్.. జై కౌశిక్ అన్నా' అంటూ చేసిన నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది. బీఆర్ఎస్ జెండాలతో రోడ్డు గులాబీమయం అయింది. మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి బుల్లెట్ బండిపై జమ్మికుంట వరకు యువకులతో కలిసి తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి, వీణవంక బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తాళ్లపెల్లి మహేశ్, ఉపసర్పంచ్ భానుచందర్, ఆయా గ్రామాల యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లందకుంట నుంచి..**

ఇల్లందకుంట, అక్టోబర్ 27: మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 500 మంది యువకులు జమ్మికుంటలో యువ సమ్మేళనానికి బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయవం సాధిస్తుందన్నారు. కేసీఆర్ మూడో సారి సీఎం కావడం ఖాయమన్నారు. ఇక్కడ యూత్ నాయకులు రాజశేఖర్, ప్రమోద్, రాజేందర్, రమేశ్, రంజిత్, అరవింద్, కుమారస్వామి, భిక్షపతి, చంద్రమౌళి, మురళి, సాగర్, ప్రశాంత్, మహిపాల్, సంతోష్, ముస్తాఫా, జితేందర్, వీరమల్లు, రాజు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

**హుజూరాబాద్ నుంచి..**

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 27: పట్టణం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, యువకులు శుక్రవారం జమ్మికుంటలో నియోజకవర్గ స్థాయి యువ సమ్మేళనానికి బైక్ ర్యాలీగా పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ బైక్ ర్యాలీని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఇరుమల్ల సురేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తరలి వెళ్లిన వారిలో హుజూరాబాద్ సింగిల్‌విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ వార్డు కమిటీల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు దాసరి రమణారెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మొలుగూరి ప్రభాకర్, సీనియర్ నాయకులు గందె శ్రీనివాస్, చొల్లేటి కిషన్‌రెడ్డి, పీ దయాకర్‌రెడ్డి, పూర్ణచందర్, ఇమ్రాన్, వెంకటేశ్‌గౌడ్, అర్షద్, టీ రమేశ్, శ్రీనివాస్, రమేశ్ గౌడ్ తదితరులున్నారు.



హుజూరాబాద్‌టౌన్: జమ్మికుంటకు తరలివెళ్తున్న నాయకులు, యువకులు



ఇల్లందకుంట: సిరిసేడు నుంచి జమ్మికుంటకు వెళ్తున్న యూత్ నాయకులు

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

- అక్రమ మద్యం, గుడుంబా విక్రయాలు నేరం
- విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్



అక్బర్ హుస్సేన్, ఎక్సైజ్ సీఐ

జమ్మికుంట, అక్టోబర్ 27: ఎన్నికల నిబంధనలు పాటించాలని, అక్రమ మద్యం, గుడుంబా విక్రయాలు నేరమని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో అక్రమంగా మద్యం, గుడుంబా అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు మూడు మండలాల్లో 70 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. 29లీటర్ల నాటు సారా, 2999 లీటర్ల బెల్లం పానకం, 119 క్వింటాళ్ల బెల్లం, 22.86లీటర్ల అక్రమ మద్యం బాటిళ్లు, రెండు టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, సీజ్ చేశామని చెప్పారు. అక్రమంగా మద్యం, గుడుంబాను విక్రయించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 128మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని, ఫోన్ నంబర్ 8712658812(సీఐ)కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## 34 మంది బైండోవర్



జీ దుర్గాభవాని, ఎక్సైజ్ సీఐ

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 27: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుజూరాబాద్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని హుజూరాబాద్, కేశవపట్నం, సైదాపూర్ మూడు మండలాల్లో 5330 లీటర్ల బెల్లం పానకం, 102 కిలోల బెల్లం ధ్వంసం చేసి, 31 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జీ దుర్గాభవాని శుక్రవారం తెలిపారు. అలాగే అక్రమంగా విక్రయిస్తున్న 227 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని 27 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. గుడుంబా, అక్రమంగా మద్యం క్రయ విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా 34 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని తెలిపారు.

## నిశ్చితార్థ వేడుకలో 'గెల్లు'



శ్రీరాములపేటలో నిశ్చితార్థ వేడుకలో కాబోయే దంపతులతో గెల్లు శ్రీనివాస్ యాదవ్

వీణవంక, అక్టోబర్ 27: మండలంలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉదారపు రమేశ్ కుమార్తె నివేదిత-విష్ణు నిశ్చితార్థ వేడుక శుక్రవారం జరుగగా, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను గెల్లు పరామర్శించారు. ఆయా చోట్ల ఆయన వెంట విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ యూత్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఉదారపు నరసింహాచారి, నాయకులు రవి, ప్రసాద్, తిరుపతి, సత్యనారాయణ తదితరులున్నారు.

## ఘనంగా మాల మహానాడు ఆవిర్భావ వేడుకలు



వీణవంకలో జెండాను ఆవిష్కరిస్తున్న మాల మహానాడు మండలాధ్యక్షుడు కర్నె నర్సయ్య

వీణవంక, అక్టోబర్ 27: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం మాల మహానాడు మండలాధ్యక్షుడు కర్నె నర్సయ్య ఆధ్వర్యంలో సంఘం ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మాల మహానాడు సంఘం బలోపేతానికి కృషి చేయాలని మండలాధ్యక్షుడు కర్నె నర్సయ్య సూచించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమిండ్ల ప్రకాశ్, గ్రామాధ్యక్షుడు వోరెం రవీందర్, ఉపాధ్యక్షుడు బోగం శ్రీజన్, గౌరవ సలహాదారు వోరెం సాగర్, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, సమిండ్ల బాబూరావు, మాదాసి సునీల్, వోరెం భానుచందర్, కడబండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 27: మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఇప్పలపల్లి హరికృష్ణ, శివమణి 4 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించింది విషయం విదితమే. వారి తల్లిదండ్రులను సామాజికవేత్త, హెచ్‌సీఎల్ డైరెక్టర్ సబ్బని వెంకట్ శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. అలాగే ఇప్పలపల్లి హరికృష్ణ పని చేస్తున్న ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో వెంకట్ మాట్లాడారు. కుటుంబానికి 63 లక్షల రూపాయల బీమా డబ్బులు అందించేలా ఒప్పించి, చెక్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా సబ్బని వెంకట్‌తోపాటు ఇన్ఫోసిస్ ప్రతినిధులకు మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



బోగంపాడులో పత్తి పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి

ఇల్లందకుంట, అక్టోబర్ 27: పత్తి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జమ్మికుంట కేవీకే శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని బోగంపాడు గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. పత్తి పంటలో వచ్చే తెగుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పత్తిలో తెల్ల దోమ ఎక్కువగా పిందె, కాయ దశల్లో ఆశిస్తుందన్నారు. ఇది ఆశించిన పైరులో పూమొగ్గలు, ఆకులు, పిందెలు రాలిపోతాయని, కాయలు తయారు కాకుండానే విచ్చుకొని దూది నాణ్యత తగ్గుతుందని చెప్పారు. తెల్లదోమ నివారణకు వేప మందులను పిచికారీ చేసుకోవాలన్నారు. ఇక్కడ ఏవో గుర్రం రజిత, రైతులు ఉన్నారు.

## సాయుధ బలగాలకు ఘన స్వాగతం



సాయుధ బలగాలకు స్వాగతం పలుకుతున్న కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు, మహిళలు

హుజూరాబాద్, అక్టోబర్ 27: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా శుక్రవారం పట్టణంలో సాయుధ బలగాలు హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కవాతు నిర్వహించాయి. పోలీస్‌స్టేషన్ దగ్గర ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా సూపర్‌బజార్ నుంచి బండఅంకూస్‌వాడ మీదుగా కొనసాగింది. అక్కడి నుంచి డిపో క్రాస్ రోడ్, మాంటిస్సోరీ పాఠశాల, గాంధీనగర్ మీదుగా కవాతు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నది. ఈ సందర్భంగా జవాన్లకు అడుగడుగునా విద్యార్థులు, పట్టణ ప్రజలు పూల వర్షం కురిపిస్తూ వందనం చేశారు. మహిళలు మంగళహారతులతో బొట్టుపెట్టి స్వాగతం పలికారు. పలువురు జవాన్లను సన్మానించారు. ఇక్కడ సీపీ సుబ్బారాయుడు, టౌన్ సీఐ బొల్లం రమేశ్, ఇతర పోలీసు, సైనికాధికారులున్నారు.

## విద్యార్థులు కరాటేలో రాణించాలి

వేములవాడ టౌన్, అక్టోబర్ 27: విద్యార్థులు కరాటేలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా యువజన క్రీడల అధికారి రాముధాన్ సూచించారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరాటే నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 3నెలలపాటు ఉచిత కరాటే తరగతులు ప్రారంభిస్తామని, విద్యార్థినులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో యువజన క్రీడల జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. మన్నాన్, కోశాధికారి మంగళగిరి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.